

# పాపతో వచ్చిన అదృష్టం

సృష్టిలో కెల్లా అతి హృద్యమైనది, సారసమైనది మానవుని భవిష్యత్తు. అది ఎటువంటిదో తెలియదు. కనుకనే జీవితం అంత మధురమైనది. విధి నిర్ణయాలు ఎంత చిత్రంగా ఉంటాయో చెప్పడానికి వార్ ప్రభువుల వంశంలో జరిగిన ఈ చిన్న సంఘటనే తార్కాణం

యూరోపులోని రాజవంశాలన్నిటిలోను వార్ వంశం అతి పురాతనమైనది, ప్రసిద్ధమైనది వీరు స్కాట్లండులోని సామంత ప్రభువులు 1763 సంవత్సరంనాటికి ఇంగ్లండు, స్కాట్లండు దేశాలను మూడవ జార్జి పాలిస్తున్నాడు. అతను సింహాసన మధిష్ఠించి మూడేళ్ళయింది అప్పటికే వార్ ప్రభువులు పదవీభ్రష్టులై కొన్ని దశాబ్దాలుగా సాధారణ జీవితం జీవిస్తూ ఉండేవారు.

మన కథాకాలం నాటికి వార్ ప్రభువు ఆడమ్ గార్డన్. అతను తన భార్య, ఇద్దరు కూతుళ్ళతో ఆర్డాచ్ అనే చోట ఒక కోటలో నివసిస్తూండేవాడు ఈ కోట సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఒక కొండపైగ [illegible] ఉంది ఇది చాలా పురాతనమైనది ఎన్ని తుపానులు వచ్చినా, చెక్కు చెదరకుండా అట్లాగే ఉంది

ఆరోజు రాత్రి ఆడమ్ గార్డన్, భార్య, కోట పై అంతస్థులో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు! పగలల్లా దిట్టంగా మబ్బువేసి పెద్ద వాన కురిసింది రాత్రి కూడా వాతావరణం అలాగే ఉంది. సముద్రపు టలలు ఉధృతంగా లేచి, హోరు మంటున్నాయి. ఆడమ్—భార్య కుర్చీలో కూర్చొని అల్లుకుంటూ, తమ ఇద్దరు చిన్న కూతుళ్ళ పెద్దవారైతే, వాళ్ళ కెటువంటి భర్తలొస్తారో ఊహిస్తూ ఉన్నది. కానీ, ఆడమ్ మనస్సు మాత్రం ఎందుకో ఆకాశాన్ని నిండిన కారు—మబ్బుల మీద, కొండరాళ్ళపై పడుతూన్న సముద్రపు తరంగాల ఘోష మీద ఉంది అతని హృదయం చాలా మెత్తనిది ఇతరుల బాధను సహించలేడు. ఈ వాతావరణంలో సముద్రంలోని ప్రయాణికుల క్షేమాన్ని గురించి ఆందోళనపడ్డాడు. దీనికి తగినట్టుగానే ఉన్నట్టుండి సముద్రంవైపునుంచి ఒక పెద్దశబ్దంవచ్చి దిక్కులనుండి ప్రతిధ్వనించింది. చాలా దూరంగా ఎవరో కేకలు పెడుతున్నట్టు వినిపించింది. ఏదో ఒక పడవ స్వాధీనం తప్పి కొండరాళ్ళకు ఢీ కొట్టిందేమోనని భయపడ్డాడు. వెంటనే ఆడమ్ కిటికీవద్దకు పరుగెత్తి కలయచూచాడు. కాని, అంతా సిరా పూసినట్టుగా ఉంది. ఆ గాఢాంధకారంలో అతని కేమీ కనపించలేదు. ఆ ఆందోళనలో ఇక ఒక క్షణమైనా నిలువలేక సముద్రపుటొడ్డుకు వెళ్ళడానికి ఉద్యుక్తుడయ్యాడు.

"ఈ చీకట్లో ఎక్కడికి పోతారు ?" అని వారించబోయింది భార్య. ఆడమ్ అదేమీ వినిపించుకోలేదు.

ఇంటినుండి బయల్దేరిన ఆడమ్ కొందరు అనుచరులను సేకరించుకొని వెళ్ళాడు. చలిగాలి రంపంతో కోస్తున్నట్టున్నా లెక్కచేయక వాళ్ళంతా లాంతర్లను చేత పట్టుకొని మెల్లగా కొండ దిగి దారి వెతుక్కుంటూ నడిచారు. చాలాసేపటివరకు సముద్రపు ఒడ్డంతా గాలించారు. పడవ-జాడ గాని ప్రయాణికుల జాడ గాని ఎక్కడా కనిపించలేదు. అందరూ ఒకచోట గుమిగూడి ఏమి చేద్దామా అని ఆలోచిస్తున్న సమయంలో ఉన్నట్టుండి ఒక మెరుపు మెరిసింది. ఆ కాంతిలో వాళ్ళకు వంద గజాల దూరంలో ఒక పడవ అలలమధ్య కొట్టుకుంటూ చావు—బ్రతుకుల్లో ఉండడం కనుపించింది. అప్పుడున్న కెరటాల ఉరవడి చూస్తే, సముద్రం దాటి పడవను చేరడం ఎవరికైనా దుర్లభం. మరొక పడవ కూడా అక్కడికి పోలేదు. ఏమీ చెయ్యలేక ప్రయాణికుల క్షేమంకోసం ప్రార్థిస్తూ, వాతావరణం ఎప్పుడు ప్రశాంతమవుతుందా అని కాచుకొని ఉన్నారు.

సూర్యోదయ మయ్యేసరికి జరిగిన ఘోరం అంతా విశదంగా కనుపించింది. పడవ తునాతునకలై చెక్కముక్కలు నీటిమీద తేలుతున్నాయి కాని అందులోని మనుష్యులు ఎవ్వరూ కనుపించలేదు.

